www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల : 5.00
Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
హైదరాబాద్ | సంపుటి :2 | సంచిక : 36 | శనివారం |20 జూలై 2024



పాత కోహ్లిని కాదు.. భయపడకండి

8 లో..

## బీసీ జనగణన తరవాతే
# పంచాయతీ ఎన్నికలు



- నాలుగు గోడల మధ్య నిర్ణయాలు తీసుకోం
- బీఆర్ఎస్ చచ్చిన పాముతో సమానం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2 లో..



## 8కోట్ల ఉద్యోగాల సృష్టి..
# మరో ట్రాష్
ప్రధాని మోడీ ప్రకటనపై ఖర్గే మండిపాటు

2 లో..

## మైక్రోసాఫ్ట్ సర్వర్లలో సమస్యలు
- విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం
- ప్రయాణికులకు నీళ్లు, ఆహార సేవలు అందించాలి
- అధికారులకు మంత్రి రామ్మోహన్ నాయుడు ఆదేశం

7 లో..




## తెలంగాణలో గ్రూప్-2, 3
# పరీక్షల వాయిదా
ప్రభుత్వం అంగీకరించిందన్న ఎంపీ మల్లు రవి

7 లో..



## రైతు సంక్షేమానికి పాల్పడ్డ ఘనత కేసీఆర్‌దే
- అనేక పథకాలతో వారికి అండగా నిలిచారు
- ఇప్పుడే రైతులు నానా యాతన పడుతున్నారు
- ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

3 లో..





## వచ్చే మూడేళ్లలో పాఠశాలలు
# మరింత బలోపేతం
- ప్రణాళికలు సిద్ధం చేయండి
- సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్, ప్రజానావ :**

వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్ఠం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లపై నిర్వహించిన సమిక్షలో ఆయన మాట్లాడారు. సెమీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సొంత గ్రామాల్లోనే విద్యార్థులు చదువుకునేలా వీలు కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ ప్లేస్కూళ్ల తరహాలో మూడో తరగతి వరకు విద్యాబోధనకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అంగన్‌వాడీ ల్లో విద్యాబోధనకు అదనంగా మరో టీచర్‌ను నియమించాలని కోరారు. నాలుగో తరగతి నుంచి సెవిరీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. సెవిరీ రెసిడెన్షియల్ స్కూళ్లకు ప్రభుత్వమే రవాణా సదుపాయం

మిగతా 2 లో

## కాంగ్రెస్ చెప్పింది
# చేస్తుంది
### రుణమాఫీ చేసి చూపాం
- రుణమాఫీతో ప్రతిపక్ష నాయకుల నోళ్లు మూత
- మంత్రి శ్రీధర్ బాబు ఘాటు విమర్శలు



**కరీంనగర్, ప్రజానావ :**

కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేస్తుందని.. చేసి చూపెడతామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంత్రుల బృందం పర్యటిస్తోంది. అందులో భాగంగా.. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రుణమాఫీతో ప్రతిపక్ష నాయకుల నోళ్ళు మూతపడ్డాయని పేర్కొన్నారు. 6 గ్యారంటీలను పక్కాగా అమలు చేసే బాధ్యత తమదని అన్నారు. 7 నెలల నుంచి ప్రతిపక్షాలు ప్రతి పనికి అడ్డుపడుతు న్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ఫ్రీ బస్సు, ఆరోగ్య శ్రీని విజయవంతంగా అమలు చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రుణమాఫీపై కేటీఆర్, బండి సంజయ్ అబద్దాలు చెబుతున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక లక్ష కూడా మాఫీ చేయలేదని.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పట్టించుకోలేదని మంత్రి మండిపడ్డారు. ప్రాజెక్టుల పేరుతో

మిగతా 2 లో



## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్
# పాఠశాలల ఏర్పాటు
- భూముల గుర్తింపు, మౌలిక సదుపాయాల కోసం కార్యాచరణ
- అధికారులతో సమీక్షించిన సీఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, ప్రజానావ :**

రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై సీఎం శాంతి కుమారి శుక్రవారం సచివాలయంలో వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో సవిరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్

మిగతా 2 లో

## వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన
# గత ప్రభుత్వం
- గిట్టుబాటు ధరలు కల్పించని కేసీఆర్
- రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత మాదే
- జిల్లా పర్యటనలో మంత్రులు తుమ్మల, పొన్నం, శ్రీధర్ బాబు

3 లో..





# విస్తారంగా వర్షాలు
తెలంగాణలో పలు జిల్లాల్లో భారీగా వానలు

విశాఖ జిల్లాను వదలని వర్షాలు

2 లో..

# బీసీ జనగణన తరవాతే పంచాయతీ ఎన్నికలు

- నాలుగు గోడల మధ్య నిర్ణయాలు తీసుకోం
- బీఆర్ఎస్ చచ్చిన పాముతో సమానం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**కరీంనగర్, ప్రజానావ :** బీసీ జనగణన అనంతరం తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాలుగు గోడల మధ్య తాము ఏ నిర్ణయాలు తీసుకోవడం లేదని, తమది ప్రజా ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం శాఖల మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ప్రజల మధ్యలో వారి అభిప్రాయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలిస్తుందని క్లారిటీ ఇచ్చారు. గత ప్రభుత్వం కేంద్రంతో భేషజాలకు పోవడంతో తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లిందన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నట్లే, తెలంగాణకు సైతం న్యాయంగా రావాల్సిన నిధులను సక్రమంగా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాము కోరుతున్నామని పొంగులేటి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నామ మాత్రంగా కూడా మిగిలే ప్రసక్తేలేదని, గులాబీ పార్టీ పేకమేడలా కూలిపోతుందని.. వారే కూల్చుకుంటున్నారని మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు అధికారం ఇచ్చే పరిపాలన విరీద ఫోకస్ చేయాలని కానీ, ప్రతిపక్ష నేతలు, లాయర్లు, జడ్జీలు, సినీ సెలబ్రిటీలు, రియల్ ఎస్టేట్ సంబంధించిన వారి వ్యక్తిగత విషయాలు తెలుసుకునేందకు ఫోన్ ట్యాపింగ్ లాంటి అంశాలపై ఫోకస్ చేశారంటూ మండిపడ్డారు. వేలకోట్లతో నిర్మించినా కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని, త్వరలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ అన్ని కుట్రల్ని ప్రజలకు అర్థమయ్యేలా చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన పాము అని, ఇంకా చంపాలని తాము అనుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాలను దిగమింగు కోలేక చెప్పాల్సి వస్తుందన్నారు. ధరణి పేరుతో రైతులు, పేదల భూములు ఇష్టారాజ్యంగా దోచుకున్నారు. ధరణి చట్టాన్ని సవరించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. బీఆర్ఎస్ మంచి చేస్తే మంచి అని చెబుతాం, కానీ వారి చెడును కూడా ప్రజలకు చూపించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. వేల కోట్ల ప్రజల సొమ్మును కేసీఆర్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. నాలుగు గోడల మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని, తమది ప్రజా ప్రభుత్వం కనుక, వారి అభిప్రాయాలకు అనుగుణంగా పాలన చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో బీసీ జనగణన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అని బయటకి గొప్పలు చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్లు అప్పులు ఎందుకు చేసిందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సాయం అడిగితే నామోషీ అని మిషన్ భగీరథ లాంటి వాటికి గత ప్రభుత్వం నిధులు అడగలేదని చెప్పారు. తామెంతో చేశామని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లు గొప్పలు చెప్పిన మిషన్ భగీరథ పథకం నీళ్లు రాష్ట్రంలో ఇంకా 30 శాతం మందికి చేరలేదని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ చెప్పింది చేస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

కోట్ల రూపాయల అప్పులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.170 కోట్లతో నిర్మించే ఫామాయిల్ కంపెనీలో 250 మంది యువతకు ఉపాధి కల్పిస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఫ్యాక్టరీలో ఎంప్లాయిమెంట్ కల్పిస్తూ నేరుగా 500 మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తామన్నారు. ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ పెట్టే యాజమాన్యానికి రైస్ బ్రాండ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మించాలని కోరామని తెలిపారు. 100 కోట్ల రూపాయలతో ప్రతిరోజు 350 టన్నుల ఉత్పత్తికి 120 మంది యువతకు ఉపాధి కల్పిస్తామని కంపెనీ యాజమాన్యం హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. రైస్ బ్రాండ్ ఆయిల్ నిర్మాణానికి ముందుకు వచ్చిన కంపెనీ యాజమాన్యానికి ప్రాంత రైతుల పక్షాన మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటుకు సర్వే కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది ఉండేలా చూడాలని.. భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారన్నారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండిరగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన పది పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు పక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవలసిన చర్యలపై ఉన్నతాధికారులతో సవిరీక్షించారు. ముఖ్యమంత్రి దార్శనికత మేరకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది మొదల్కెనవి ఉండాలని, ఈ భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన 10 పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు పక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్ రాజు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి అలుగు వర్షిణి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నల్లబెల్లం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**మహబూబ్‌నగర్, ప్రజానావ :** నాటుసారా తయారీకి ఉపయోగించే నిషేధిత నల్లబెల్లాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కర్ణాటక నుంచి ఇద్దరు వ్యక్తులు చాల కాలంగా నాగర్ కర్నూల్, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు నాటుసారాకు వినియోగించే బెల్లం, పటికను సరఫరా చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు మేరకు శుక్రవారం మహబూబ్‌నగర్ బైపాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు కర్ణాటక నుంచి వచ్చిన వాహనాన్ని నిలిపి తనిఖీలు నిర్వహించగా ఓ వాహనంలో 15 క్వింటాళ్ల బెల్లం, 40 కిలోల పటిక, నాలుగు లీటర్ల నాటు సారాను పట్టుకున్నారు. మూడు జిల్లాలకు బెల్లాన్ని సరఫరా చేస్తున్న గొల్ల రవి ఉపేంద్ర చారిలని అరెస్ట్ చేశారు. పట్టుబడిన బెల్లం విలువ సుమారు రూ.8.60 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. బెల్లం సరఫరాదారులను పట్టుకున్న సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీకమలహాసన్ రెడ్డి అభినందించారు.

# లష్కర్ బోనాలకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం



**హైదరాబాద్, ప్రజానావ :** సికింద్రాబాద్ మహంకాళి బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని సిఎం రేవంత్ రెడ్డిని కమిటీ కోరింది. ఈమేరకు సచివాల యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సికింద్రాబాద్ మహంకాళి బోనా ల ఉత్సవాల కు ఆహ్వానించింది. ఆల య అర్చకులు, రాజ్యసభ సభ్యులు అని ల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమం తరావు, జీహెచ్ఎంసీ మేయర్ విజయ లక్ష్మి, తదితరులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు.



# అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు

- తెలంగాణలో పలు జిల్లాల్లో భారీగా వానలు
- విశాఖ జిల్లాను వదలని వర్షాలు

**హైదరాబాద్/విశాఖపట్టణం, ప్రజానావ :** తీవ్ర అల్పపీడనం వాయవ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంతంలో వాయుగుండంగా కేంద్రీకృతమై ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాగల 24 గంటల్లో ఒడిశాలో తీరం దాటే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పేర్కొంది. వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని, తెలంగాణపై దీని ప్రభావం ఇవాళ, రేపు ఎక్కువగా ఉంటుందని ప్రకటించింది. విస్తారంగా వర్షాలతో పాటు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈశాన్య, తూర్పు జిల్లాల్కెన కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో శుక్రవారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. శనివారం ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్కెన ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురవొచ్చు. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదారాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. అల్పపీడనం ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డు, రామకృష్ణా థియేటర్ రోడ్డు, వెలమ వీధి, పూర్ణా మార్కెట్ తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. జ్ఞానాపురం పాతవంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. విశాఖ ఆర్అండ్‌బీ కార్యాలయం నుంచి బిర్లా వరకు సర్వీసు రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తోంది. కార్యాలయాలు, పరిశ్రమలకు వెళ్లే ఉద్యోగులు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మోకాళ్ల లోతు నీటిలో వాహనాలు నడుపుతూ అవస్థలు పడ్డారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు.



# ప్రజావాణిలో 545 దరఖాస్తులు రాక

## దరఖాస్తులను స్వీకరించిన చిన్నారెడ్డి

**హైదరాబాద్, ప్రజానావ :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 545 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 95 , పౌరసరఫరాల శాఖకు సంబంధించి 84, విద్యుత్ శాఖ కు సంబంధించి 82, హౌజింగ్‌కు సంబంధించి 79 దరఖాస్తులు, పంచాయతి రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కు సంబంధించి 47, ఇతర శాఖలకు సంబంధించి 158 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# వచ్చే మూడేళ్లలో పాఠశాలలు మరింత బలోపేతం

(మొదటిపేజీ తరువాయి)

కల్పించాలి. విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకున్నాక ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలి. ప్రభుత్వ, సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# 8కోట్ల ఉద్యోగాల సృష్టి.. మరో ట్రాష్

## ప్రధాని మోడీ ప్రకటనపై ఖర్గే మండిపాటు

**న్యూఢిల్లీ :** ఎనిమిది కోట్ల ఉద్యోగాలు సృష్టించా మన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటనను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం తీవ్రంగా విమర్శించారు. ప్రధాని మోడీ 'ఒకదాని తరువాత ఒకటిగా అబద్ధం చెప్పడం' ద్వారా యువత 'పుండుపై కారం చల్లుతున్నారు' అని ఖర్గే ఆరోపించారు. గడచిన మూడు నాలుగు సంవత్సరాల్లో ఎనిమిది కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించడం నిరుద్యోగితపై తప్పుడు కథనాలు వ్యాప్తి చేసేవారి నోళ్లు 'మూతపడ్డాయి' అని ప్రధాని మోడీ క్రితం వారం ఉద్ఘాటించిన నేపథ్యంలో ఖర్గే ఈ విమర్శ చేశారు. ఉపాధి కల్పనపై ఆర్‌బిఐ ఇటీవల విడుదల చేసిన నివేదికను ప్రధాని ఉటంకిస్తూ, ఎన్‌డిఎ ప్రభుత్వం సుస్థిరత, వృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని నొక్కిచెప్పారు. చిన్న, పెద్ద స్థాయి మదుపరులు ఎన్‌డిఎ మూడవ హయాంను ఎంతో ఉత్సాహంతో స్వాగతించారని ఆయన తెలిపారు. 'నరేంద్ర మోడీజీ! ఉద్యోగాలపై ఒకదాని తరువాత ఒకటిగా అబద్దాలు చెబుతూ విరీరు యువత పుండ్లపై కారం చల్లుతున్నారు' అని ఖర్గే 'ఎక్స్' పోస్ట్‌లో విమర్శించారు. 'అందుకే ఆర్‌బిఐ ప్రశ్నార్థక డేటాపై మిమ్మల్ని ప్రశ్నించాలని మేము అనుకుంటున్నాం/ విరీరు పది సంవత్సరాల్లో 20 కోట్ల ఉద్యోగాలు వాగ్దానం చేసి 12 కోట్లకు పైగా ఉద్యోగాలను ఎందుకు పరిహరించారు?' అని ఖర్గే తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆర్‌బిఐ నివేదికకు ఆధారమైన ప్రభుత్వ పిఎల్ఎఫ్ఎస్ డేటా ప్రకారం పని చేసే మహిళల్లో 37 శాతం మందికి వేతనాల చెల్లింపులు జరగలేదన్నది నిజం కాదా అని ఖర్గే అడిగారు.

# ప్రకటనల పేరుతో ప్రజాధనం వృధా

- ఏకమొత్తంలో 2 లక్షల మాఫీపై చిత్తశుద్ధి ఏదీ
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివేకా, కోవా లక్ష్మి

**ఖైరతాబాద్, ప్రజానావ :** రేవంత్ ప్రభుత్వం ప్రకటనల పేరుతో ప్రజా ధనాన్ని ఎందుకు వృథా చేస్తోందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ప్రశ్నించారు. ఒకేసారి 2లక్షలు రుణ మాఫీ చేస్తామని చెప్పి మాట తప్పినందుకు కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటుందా అని నిలదీశారు. దేవుడి మీద ఒట్టేసి కూడా మాట తప్పుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... రుణమాఫీ చేసి ఎందుకు ఆర్భాటాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. ఎవరి జాగీరని గతంలో తమను ప్రశ్నించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎవరి జాగీరని ఖర్చు పెడుతున్నారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేదాకా రేవంతరెడ్డిని నిద్రపోనివ్వమని అన్నారు. బౌరంపేటలో 600మంది రైతులున్న ఓ సొసైటీలో కేవలం 11మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని.. దీనికే సంబరాలు చేసుకోవాలా? అని నిలదీశారు. లక్షలోపు ఇంత మందికి ఎగ్గొడితే మరి రెండు లక్షల్లో ఎంతమందికి ఎగ్గొడతారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి ఉండి ఇంకా కేసీఆర్‌పై ఏడుస్తున్నారని.. అలా చేయొద్దని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ హితవు పలికారు. రైతు భరోసా ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని బీఆర్ఎస్ అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి (ఐసీలజీ ఒజీలీపతి) ప్రశ్నించారు. రైతులను అడిగి రైతు భరోసా ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శలు చేశారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మి మీడియాతో మాట్లాడుతూ... ఐదు ఎకరాలకు మాత్రమే ఇవ్వాలని కాంగ్రెస్ నేతలతో మాట్లడిస్తున్నారని చెప్పారు. రూ. 2 లక్షల రుణమాఫీ ఒకేసారి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని కోవాలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కేసీఆర్ హయాంలో

# ఆర్థిక విధ్వంసం

### ఏడు లక్షల కోట్ల అప్పు నెత్తిన పెట్టిన ఘనుడు

### అరచాక పాలన సాగించిన కేసీఆర్ : పొంగులేటి



**కరీంనగర్, ప్రజానావ :** కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లలో కేంద్రం నుంచి సరైన నిధులు తేలేకపోయారని ఎద్దేవా చేశారు. జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్ పదేళ్ల పాలనపై ధ్వజమెత్తారు. టీఆర్ఎస్‌ను జాతీయ పార్టీ అని చెప్పి బీఆర్ఎస్ గా పేరు మార్చి పక్క రాష్ట్రాలతో గొడవలు పెట్టుకున్నారన్నారు. ధనిక తెలంగాణను అప్పుల పాలు చేశారని, ఏడు లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎన్నో అరాచకాలను కేసీఆర్ పాల్పడ్డారని దుయ్యబట్టారు. ఫోన్ ట్యాపింగ్‌తో పాటు ఇరిగేషన్, విద్యుత్ సంస్థల్లో కేసీఆర్ అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. బీఆర్ఎస్ చేసిన తప్పులకు వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ త్వరలోనే పేకమేడ లాగా కూలిపోతుందన్నారు. రైతుబంధు నిధులను రుణమాఫీ కోసం వాడామని బీఆర్ఎస్ నేతలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. రైతు భరోసా రైతులకు ఇచ్చి తీరుతామని చెప్పారు. ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కేసీఆర్ లాగా రుణమాఫీకి పదేళ్ల సమయం తీసుకోలేదని.. అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రుణమాఫీ చేశామని తెలిపారు. వాస్తవాలను బిఆర్ఎస్ నేతలు ఇంకా ఒప్పుకోవడం లేదని, కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకుల మాదిరి గొప్పలకు వెళ్లడం లేదని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ చేసిన తప్పులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. తాము గులాబీ పార్టీ లాగా గొప్పలకు వెళ్లడం లేదని స్పష్టం చేశారు. ధనిక తెలంగాణను గత సర్కార్ అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రూ.7లక్షల కోట్ల అప్పు చేసి పోయారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాప్, ఇరిగేషన్, కరెంట్‌తో అరాచకాలు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ మార్గదర్శకాలపై ప్రతిపక్షాలు చేసే విమర్శలు నమ్మొద్దని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రైతులను ఆందోళనకు గురిచేసేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కుటుంబ నిర్ధారణకు మాత్రమే రేషన్ కార్డు ప్రమాణికమని తెలిపారు. రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు పేరుతో ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్య శ్రీ, రేషన్ కార్డులు వేర్వేరుగా ఇస్తామని తెలిపారు. ఒకదానితో ఒకటి లింక్ పెట్టబోమని అన్నారు. కొత్త రేషన్ కార్డులకు మార్గదర్శకాలు ఆలోచిస్తున్నామని వివరించారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏం చేయాలో అర్థం కావడం లేదని అన్నారు. తాము రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నామని ప్రకటించారు. కేసీఆర్ చేసింది పదేళ్లలో 25 వేల కోట్ల రుణమాఫీ మాత్రమేనని అన్నారు.

## తెలుగు రాష్ట్రాల

# అధికారుల నిర్లక్ష్యం

- నిధుల కేటాయింపులో ముందుకు రాని ప్రభుత్వాలు
- పెద్దవాగు కట్ట తెగడంతో భారీగా నష్టం



**ఖమ్మం, ప్రజానావ :** ఖమ్మం జిల్లాలో పెద్దవాగు ప్రాజెక్టు భద్రత, నిర్వహణ విషయంలో గోదావరి బోర్డు చాలా రోజులుగా అప్రమత్తం చేస్తున్నా నాటి ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు పెద్ద విపత్తే జరిగింది. వాగు కట్ట తెగిపోవడంతో నీరు కిందికి పోవడంతో పాటు భారీ నష్టం వాటిల్లింది. పూర్తిస్థాయి మరమ్మతులు, ఆధునికీకరణకు నిధులు కేటాయించాలంటూ పలుమార్లు లేఖలు రాసినా ఆంధ్రప్రదేశ్‌లోని అప్పటి జగన్ ప్రభుత్వం పూర్తిగా పెడచెవిన పెట్టింది. నేడు 14 గ్రామాల ప్రజల జలదిగ్బంధానికి కారణమైంది. పూర్తిస్థాయిలో ఆధునికీకరణకు రూ.100 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. తెలంగాణ, ఏపీలు 15:85 నిష్పత్తిలో నిధులు కేటాయించాలని గోదావరి బోర్డు సమావేశాల్లో పలుమార్లు చర్చకు వచ్చింది. 2021 ఫిబ్రవరిలో రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అయినా ముందడుగు పడలేదు. సంబంధిత దస్త్రాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆమోదించినా, ఆంధ్రప్రదేశ్‌లోని అప్పటి వైకాపా సర్కారు పెడచెవిన పెట్టింది. గతేడాది తెలంగాణ ప్రభుత్వం రూ.2కోట్లతో కొత్త క్రస్ట్‌గేట్లను అమర్చింది. వాటికి ఏటా గ్రీజు పెట్టకపోవటం, గేట్లు సరిగ్గా ఉన్నాయా లేదో ముందస్తుగా పరిశీలించకపోవడంతో ఈ దుస్థితి దాపురించిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి ఒకటిన జరిగిన బోర్డు సమావేశంలోనూ రెండు రాష్ట్రాలు ఉమ్మడి సమావేశం నిర్వహించి పెద్దవాగు ప్రాజెక్టు నిర్వహణపై తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించాయి. అంతలోనే వరదలకు ఆనకట్టకు గండి పడింది. తెలంగాణ, ఏపీల నుంచి గోదావరి బోర్డు పరిధిలోకి వచ్చిన ఉమ్మడి ప్రాజెక్టుల్లో ఇదొకటి. పశ్చిమగోదావరి జిల్లాలో పుట్టే పెద్దవాగు... భద్రాద్రి జిల్లాలోకి ప్రవేశించి... తిరిగి ఏపీలోకి వెళుతుంది. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లిలో ఈ వాగుపై 1977–78లో నాటి సీఎం జలగం వెంగళరావు హయాంలో రూ.1.50 కోట్లతో మూడు క్రస్టు గేట్లు, రెండు తూములతో ప్రాజెక్టును నిర్మించారు. నీటి నిల్వ సామర్థ్యం 0.50 టీఎంసీలు. తెలంగాణలోని భద్రాద్రి జిల్లా పరిధిలో 2,700 ఎకరాల ఆయకట్టుకు, ఏపీలోని వేలేరుపాడు మండలానికి కుడి కాలువ, కుక్కునూరు మండలానికి ఎడమ కాలువ కింద నీళ్లు పారుతాయి. రెండు కాలువల కింద 13,300 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రాజెక్టు మూడు గేట్లలో ఒకటి పని చేయకపోవడంతో 1989లో కట్టకు భారీగండి పడింది. అప్పట్లో ఏపీలోని కమ్మరిగూడెం కొట్టుకుపోయింది. అల్లూరినగర్, ఒంటిబండ, వసంతవాడ గ్రామాలు దెబ్బతిన్నాయి.

అప్పట్లో గండిపడిన చోటే క్రస్ట్ గేట్ల భాగం పక్కనే రమణక్కపేట వైపు మరోసారి గురువారం గండిపడింది. 1998లో అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో రూ.15 కోట్లతో మరమ్మతు చేశారు.

# వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం

- గిట్టుబాటు ధరలు కూడా కల్పించని కేసీఆర్
- రైతులకు రుణామఫీ ఏకకాలంలో చేసిన ఘనత మాదే
- రాష్ట్రంలో ఆయిల్ పామ్‌కు మంచి అవకాశాలు
- జిల్లా పర్యటనలో మంత్రులు తుమ్మల, పొన్నం, శ్రీధర్ బాబు



**పెద్దపల్లి, ప్రజానావ :** గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని మండిపడ్డారు. రైతులు కాలర్ ఎగరేసుకున్న రోజు రావాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్దపల్లిలో పర్యటించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. భారతదేశంలో అత్యధికంగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశంలోనే మొదటిసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసింది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశంసించారు. రైతు రుణమాఫీ చేయడానికి నాయకత్వం వహించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. భారత దేశ చరిత్రలో మే 6 వ తేది 2022లో ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో అనంతరం రెడ్డి పంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన రైతుల సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. ఇది కలనా నిజమా అని రైతులు అనుకుంటున్నారని, గత ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీని నాలుగు, ఐదు విడుతలలో చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ ఒకసారి తరువాత లక్ష 50 వేలు, తరువాత 2 లక్షల రుణమాఫీ ఒకేసారి జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ కు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఉన్న అన్ని ఖర్చులూ పోగ లక్షల్లో ఆదాయం వస్తుందని, ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు వేసుకోవచ్చని సూచించారు. 2 లక్షల 103 మెట్రిక్ టన్నుల ఆయిల్ మార్కెట్ జరుగుతుంటే బయటి దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని, రాష్ట్రంలో 2 లక్షల ఎకరాల పైన ఆయిల్ ఫాం పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పెద్దపల్లి జిల్లాలో 45 వేల ఎకరాల్లో ఆయిల్ ఫాం పెట్టడానికి ఇక్కడ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరినీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొత్త బస్సులకు పెద్ద ఎత్తున డిమాండ్స్ వస్తున్నాయని, చాలా చోట్ల కొత్త బస్సులు ఏర్పాటు చేస్తున్నామని, రేవంత్‌రెడ్డి నాయకత్వంలోమూడు వేలకు పైగా నియామకాలకు ఆదేశాలు జారీ చేశామని, ఇప్పటికే వెయ్యికి పైగా బస్సులు కొనుగోలు చేశామని, మరో 1500 బస్సులు కొనుగోలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్థిక పరిపుష్టి శక్తి రైతన్న దగ్గరే ఉందని, రైతన్నలకు ఆర్థిక శక్తిగా ఎదగాలని, డిసెంబర్ 3 న గెలిచామని, 7 న మంత్రిగా ప్రమాణం చేశానని, 9న ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు అందించామని మంత్రి పొన్నం వివరించారు. ఇప్పటి వరకు 62 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేశారని, 2100 కోట్లకు పైగా ఆర్టిసికి ప్రభుత్వం చెల్లించిందని, మహాలక్ష్మి పథకంతో ఆర్టిసి నష్టాలు లేకుండా నడుస్తుందని, పెద్దపల్లిలో ఆర్టిసి బస్సు డిపో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గోదావరి ఖని బస్సు స్టాండ్ రూపురేఖలు మారుస్తామని, ఆర్టిసి ఉద్యోగులకు పిఆర్సి ఇచ్చామని, 2013 నాటి పెండింగ్ బాండ్లు చెల్లించామన్నారు. రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. చెప్పిందే చేస్తాము చేసేదే చెబుతామనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేశామని తెలిపారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు బీఆర్ఎస్ నాయకుల మాటలు ఉన్నాయని విమర్శించారు. రైతు ఆదాయం పెరగడానికి ఆయిల్ ఫామ్ సాగు తోడ్పడుతుందని అన్నారు. రూ.170 కోట్ల వ్యయంతో పెద్దరాత్ పల్లిలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 250 మందికి ప్రతేక్షంగా 500మందికి పరోక్షంగా ఉపాధి పొందుతారని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి టేలండ్ ప్రాంత రైతులకు నీరు అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

# రైతు సంక్షేమానికి పాల్పడ్డ ఘనత కేసీఆర్‌దే

- అనేక పథకాలతో వారికి అండగా నిలిచారు
- ఇప్పుడే రైతులు నానా యాతన పడుతున్నారు
- ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, ప్రజానావ :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. రైతును రాజు చేశారు. దండగన్న వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కేసీఆర్‌దేనని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రెండు దఫాలుగా పంటల రు–ణమాఫీ చేశారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతుకు, అతని కుటుంబానికి ఆర్థిక భరోసా నింపారు. కొత్త ప్రాజెక్టులతో పాటు పెండింగ్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించి రైతులకు కరెంట్ కష్టాల నుంచి విముక్తి చేశారు. వీటన్నింటితో పాటు మరిన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి.. రైతులను రాజులుగా తయారు చేశారు కేసీఆర్. కానీ అదే కాంగ్రెస్ గవర్నమెంట్‌లో రైతులు అరిగోస పడుతున్నారు. లక్ష రూపాయాల వరకు రుణమాఫీ అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. చివరకు లక్ష వరకు రుణాలున్న చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో రేవంత్ సర్కార్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. రేషన్ కార్డు లేదని చాలా మందికి రుణాలు మాఫీ చేయలేదని సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందిం చారు. కేసీఆర్ హయాంలో సాగుకు స్వర్ణయుగం.. లక్ష కోట్లకు పైగా సంక్షేమం జరిగిందని తెలిపారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతన్నకు నేరుగా లక్షల కోట్ల రూపాయాల ఆర్థిక సాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు. రైతుభంధు పథకం కింద 69 లక్షల మంది రైతులకు రూ. 72,972 కోట్లు అందించారు. 11 వేల మంది రైతు కుటుంబాలకు రైతు బీమా కింద రూ. 6,488 కోట్లు అందజే శారు. 2 దఫాల్లో రూ.29,144.61 కోట్ల రుణమాఫీ చేశా రు. ఇతర రైతు సంక్షేమ పథకాల కింద రూ.11.401 కోట్లు ఖర్చు పెట్టారు. కేవలం ఈ పథకాల ద్వారానే రైతుల కు అందిన ఆర్థిక సాయం రూ. 1,20,005 కోట్లు.. దేశ చరిత్రలో ఇది ఆల్ టైం రికార్డ్ అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి అమెరికా టూర్ ఖరారు

**హైదరాబాద్, ప్రజానావ :** సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ఖరారైంది. ఆగస్టు 3న రాత్రి రేవంత్‌రెడ్డి బృందం అమెరికా బయల్దేరనుంది. ఈ పర్యటనలో భాగంగా పలు కంపెనీల సీఈవోలు, పారిశ్రామికవేత్తలను సీఎం కలవనున్నారు. వారితో చర్చించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురానున్నారు. డల్లాస్ తదితర రాష్ట్రాల్లో ఈ పర్యటన సాగనుంది. ఆగస్టు 11న రేవంత్‌రెడ్డి అమెరికా నుంచి తిరిగి రానున్నారు.

## రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

**హైదరాబాద్, ప్రజానావ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణెళిష్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఒకేసారి రూ. లక్ష రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మాట కట్టుబడి ఉంటుందని.. గత ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ ఆ పార్టీ నాయకులకే ఇచ్చేవారని అన్నారు. అనంతరం కాంగ్రెస్ యూత్ నాయకుడు సంతోష్ యాదవ్ తలపెట్టిన స్కూల్ విద్యార్థులకు బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్, రెజిమెంటల్ బజార్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులపై స్థానికుల దాడి

### బకాయిలు అడిగనందుకు ఆగ్రహం

**హైదరాబాద్, ప్రజానావ :** హైదరాబాద్ నగర పరిధిలోని మోతీనగర్‌లో విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్, మీటర్ రీడర్ పై స్థానికులు దాడి చేశారు. శుక్రవారం మోతీనగర్ లో పెండింగ్ బిల్లులు వసూలు చేసేందుకు లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, మీటర్ రీడర్ వెళ్లారు. పెండింగ్ కరెంట్ బిల్లులు చెల్లించాలని స్థానికులను కోరారు. కరెంట్ బిల్లు చెల్లించకపోతే విద్యుత్ సప్లయ్ నిలిపివేస్తామని చెప్పడం.. లైన్ ఇన్ స్పెక్టర్, మీటర్ కు స్థానికులకు మధ్య వాగ్వాదం జరిగింది. లైన్ ఇన్ స్పెక్టర్ శ్రీకాంత్, మీటర్ రీడర్ సాయిపై స్థానికుడు రాములు, అతని కుమారుడు దాడి చేశారు. ఈ దాడిలో విద్యుత్ అధికారి శ్రీకాంత్ కు తీవ్రగాయాలు అయ్యాయి. చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు సనత్ నగర్ పోలీస్ స్టేషన్లలో రాములు, అతని కుమారుడిపై ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

**చందుర్తి, ప్రజానావ :** మండల మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం మూడపల్లి గ్రామంలో ఇటీవల మండలంలో వివిధ గ్రామాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తు స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను, అలాగే పదవ తరగతి లో మండల స్థాయిలో మొదటి ర్యాంకు(9.8) తో పాటు బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన వట్టిమల్ల మణి చరణ్, మండల స్థాయిలో తృతీయ ర్యాంకు(9.3) సాధించిన ఇళ్ళంత కుంట మనిచంద్ర లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్ని రంగాల్లో ఎంతో పవిత్రమైనదని విద్యార్థులను సమాజ రక్షకులుగా తయారు చేసే బాధ్యత వారిపై ఉందని వారు చేసిన కృషివల్లే విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలుస్తున్నారని, ఇట్లాంటి పదవులు వారూ ఎన్నో సాధించాలని కోరుతున్నారన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇట్లాంటి సన్మానాతో తమపై మరింత బాధ్యత పెరిగిందని ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు విద్యలో సహకారం అందిస్తుండాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మాల మహానాడు అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు గుమ్మడి కవిత, అల్లం లింగయ్య, మెడికాల అంజయ్య, బండ నర్సయ్య, కురుకుంట్ల లక్ష్మణ్, పెరుమాండ్ల హన్మండ్లు, మండల మాల మహనాడు ఉపాధ్యక్షులు అసినిపర్తి ఏసు కుమార్, కార్యదర్శి గంధం ప్రదీప్, దేవస్వామి, సంటి ప్రసాద్, ప్రసాద్, అంజయ్య, యువకులు పాల్గొన్నారు.



వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో గల రాజన్న గోశాలను సందర్శించి కోడెల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకొని గోశాలలో కోడెలకు ఇచ్చే పచ్చి గడ్డి, కాన్సైలేజ్, సోయాబీన్,పల్లిపిండి తావుడు, పరిసరాలు ,వాటి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

– వేములవాడ, ప్రజానావ



# ఇందిరా మహిళా శక్తి లక్ష్యాలు పూర్తి చేయాలి

## డిఆర్డిఓ శేషాద్రి

**సిరిసిల్ల, ప్రజానావ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి లక్ష్యాలను పూర్తి చేసేలా, లబ్ధిదారులకు చేరవేయాలని డిఆర్డిఓ శేషాద్రి పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య భవనంలో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి లో భాగంగా ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ, మైక్రో ఎంటర్ప్రైజెస్, స్కూల్ యూనిఫార్మ్స్, మీసేవ కేంద్రాలు , పెరటి కోళ్ల పెంపకం, మదర్ యూనిట్స్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ , మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ లెట్లు, మిల్క్ పార్లర్ మరియు ఈవెంట్ మేనేజ్మెంట్ సంబంధించిన అంశాలపై సిబ్బంది సిబ్బందితోనే సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో అడిషనల్ డిఆర్డిఓ గొట్టి శ్రీనివాస్, డిపిఎంలు ఏబీఎన్ లు మరియు సీసీలు పాల్గొన్నారు.





# లష్కరు బోనాల వేడుకలకు రండి

## కేసీఆర్‌కు పద్మారావుగౌడ్ ఆహ్వానం

**సికింద్రాబాద్ ప్రజానావ :** ఈ నెల 21వ తేదిన జరిగే సికింద్రాబాద్ బోనాలు వేడుకల్లో పాల్గొనాలని బీ.ఆర్.ఎస్. అధినేత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును సికింద్రాబాద్ శాసనసభ్యుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో కెసిఆర్ ను కలిసి ఆహ్వానించారు. చాలా సంవత్సరాలుగా సికింద్రాబాద్ బోనాలు వేడుకల్లో పాల్గొని మోండా మార్కెట్ లోని పద్మారావు నివాసంలో విందుకు కెసిఆర్ హాజరు కావడం రివాజుగా వస్తోంది. ఈ క్రమంలో కెసిఆర్ ను పద్మారావు కలిసి బోనాలు వేడుకలకు, తన నివాసంలో విందుకు ఆహ్వానించారు. పద్మారావు గౌడ్ తో పాటు ఆయన కుమారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలి

## ఎస్పీ అఖిల్ మహాజన్



**సిరిసిల్ల, ప్రజానావ :** రానున్న 24-48 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. జిల్లా పోలీస్ యంత్రంగాన్ని అప్రమత్తం చేశామని, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎవరు కూడా బయటికి రావద్దని సూచించారు. పోలీసు యంత్రాంగం, డిఆర్ఎఫ్ బృందం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు సిబ్బంది సహాయం పొందాలన్నారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. మానేరు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులు వంకలు మత్తడి దుంకే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజల భద్రతా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదని సూచనలు జారీ చేశారు. మత్స్యకారులు, ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదని, రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను గాని,వైర్లను గానీ చేతులతో తాకవద్దన్నారు. చెట్ల కింద,పాడైన భవనాలు కింద,శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదని, విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదని తెలిపారు. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, వైద్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉదృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్,హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని , ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదని సూచించారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**ఖైరతాబాద్ ప్రజానావ :** ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ లో గల రౌండ్ టేబుల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పి.జే.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీ.జె.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు ఇంచార్జ్ ఖైరతాబాద్ నియోజకవర్గం ) గారు విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ యాదవ్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# త్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు సన్మానం

**కొనరావుపేట ప్రజానావ :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల, ప్రభుత్వ పాఠశాల చదివిన ఎరవల్లి అక్షిత, లక్కం అక్షయ త్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మాలకుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అంబేద్కర్ చిత్రపటం అందజేసి భవిష్యత్తులో అంబేద్కర్, అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలినీ అన్నారు. చదువు అనే ఆయుధంతో భవిష్యత్తులో మన భవిష్యత్ మారుతుందని అన్నారు అంబేద్కర్ ఇచ్చిన జ్ఞానం భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి అందించాలని కోరారు. చిన్నప్పుటి నుండి ప్రభుత్వ పాఠశాలలో చుదువుతూ అక్షయ అక్షత లు ఆదర్శంగా నిలిచారన్నారు ఉన్నత విద్య అభ్యసించి గ్రామనికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ప్రతిభను చాటరాని ,విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగలని సంఘ



నాయకులు విద్యార్థులను కోరారు. ఇక్కడ సంఘం అధ్యక్షులు ఎరవెల్లి రాజయ్య, ఉపా అధ్యక్షులు ఎగదండి రవీందర్ , కార్యదర్శి ఎగదండి మహిపాల్, మాజీ ఉపసర్పంచ్ ఎరవెల్లి నాగరాజు పాల్గొన్నారు.




## ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో స్థిరపడాలి

• ఎమ్మెల్యే అనిల్ జాదవ్ • ఇచ్చోడలో విద్యార్థులకు సైన్స్ కిట్స్ పంపిణీ

**నేరడిగొండ ప్రజానావ :** విద్యార్థులు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో స్థిర పడా లని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు . శుక్రవారం ఇచ్చోడ మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే విద్యార్థులు కిట్స్ పంపిణీ చేశారు. ముందుగా ఏర్పాటు చేసిన వన మహోత్సవం (హరితహారం) కార్యక్రమంలో పిల్లలు,ఉపాధ్యాయులు, అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం అధికారులు,ఉపాధ్యాయులు కలసి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ను ఘనంగా సన్మానించారు. డ్రీమ్ సొసైటీ వారు పలు పాఠశాలలకు అందజేసిన సైన్స్ కిట్లను అందజేశారు. అనంతరం ఇచ్చోడ,చెందిన సోమన్ పెల్లి భోజన్న కు మంజూరు అయిన రూ. 36000 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేమాట్లాడుతూ రాబోయే రోజుల్లో పాఠశాలను ప్రవేటు పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దుదామని అన్నారు. నేను కూడా ఇదే పాఠశాలలో చదువుకొని ఎమ్మెల్యే అయ్యాయని మీరు కూడా బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. విద్యార్థులకు సైన్స్ కిట్స్ అం దజేయడానికి ముందుకు వచ్చిన డ్రీమ్ సొసైటీ వారికి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ముండే పాండురంగ్, ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, శివారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నేరడిగొండ మాజీ ఎంపిపి రాథోడ్ సజన్, వెంకటేష్, రమేష్, ప్రవీణ్, వినోద్, గణేష్, రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, నానక్ సింగ్, జహీర్, సురేందర్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## అధికారం కోసం రేవంత్ అబద్ధాలు ఆడారు

• తులం బంగారానికి తావేప్పుడు..?
• ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ ప్రజానావ :**అధికారం కోసం రేవంత్ అబద్దాలు ఆడారని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విమర్శించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 26 మంది లబ్ధిదారులకు మంజూరు అయినా 1,00,116/- చొప్పున మొత్తం రూ. 26,03,016/- కళ్యాణ లక్ష్మీ చెక్కులను శుక్రవారం తన నివాసంలో అందజేశారు. అదేవిధంగా బోథ్ మండలానికి చెందిన ఇద్దరికి రూ. 33,000/- విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి అధికారం కోసం అబద్దాలు ఆడి సీఎం అయ్యారని, ఇప్పుడు తులం బంగారం తావెక్కడ అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, కృష్ణ రెడ్డి, రవీందర్ రెడ్డి, సురేందర్, గులాబ్, పండరీ, పాండురంగ్, ప్రతాప్, మెర్సింగ్ పాల్గొన్నారు.




## జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రమంతట ఉచిత ప్రయాణం కల్పించాలి

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరిన టియుడబ్ల్యూజే (ఐజేయు) పెద్దపల్లి జిల్లా శాఖ

**పెద్దపల్లి ప్రజానావ :**ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులందరికీ ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కోరారు. శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జరిగిన ఫామ్ ఆయిల్ రైతుల సభకు హాజరైన మంత్రికి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలందరికీ ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించిందని తెలిపారు.

ప్రస్తుతం డిస్ట్రిక్ట్ అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల సర్వీసులో ఉచిత ప్రయాణం కల్పి స్తున్నారని, స్టేట్ అక్రిడిటేషన్ కలిగిన జర్నలి స్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచితంగా, ఇతర జిల్లాలో ప్రయాణించేందుకు 1/3వ వం తు చార్జీలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే అక్రిడేషన్ కార్డులు గల జర్నలిస్టులం దరికీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల ఆర్టీసీ బస్సు ల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బాలె శివప్రసాద్, సోన్నాయి టెంకం చంద్రమౌళి, రావి కోటేశ్వర్లు ఆర్ మృత్యుంజయం, గుడ్ల శ్రీనివాస్, అనంతరెడ్డి, శ్రీమంతుల కొండల్, రావి మధుకర్, వీరగోని రమేష్, మేకల మల్లేష్, సదానందం, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రజానావ :** ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమ నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పి.టి.జి. గురుకుల పాఠశాలలో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, మొక్కలను సంరక్షించుకోవాలని తెలిపారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమానికి 53 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఇప్పటి వరకు 35 శాతం మొక్కలు నాటడం పూర్తి చేయడం జరిగిందని, ఈ నెల చివరిలోగా లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలు, గురుకులాలు, ప్రభుత్వ కార్యాలయాలలో అవసరమైన మొక్కలు, కరివేపాకు, మునగ, నిమ్మ, జామ, సీతాఫలాల చెట్లు నాటాలని తెలిపారు. జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలలో 2 లక్షల 75 వేల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రహదారులకు ఇరువైపులా, నూతన రహదారులు, ప్రభుత్వ భవనాలు, పల్లె ప్రకృతి వనాలు, సంపద వనాలు, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు అందరూ సమన్వయంతో మొక్కలు నాటి నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా శక్తి క్యాంటీన్లను వెంటనే ప్రారంభించాలి

కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రజానావ :**మహిళల అభివృద్ధి కోసం చేయూతనందించే దిశగా ప్రభు త్వం మహిళా శక్తి పథకం ప్రా రంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నా రు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో మ హిళా శక్తి పథకం కింద ఏర్పా టు చేస్తున్న క్యాంటీన్ పనులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా వైద్యాధికారి తుకారంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి పథకం ద్వారా చేయూతనందించడం జరుగుతుందని, క్యాంటీన్ త్వరగా ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు తీసుకో వాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకు లకు క్యాంటీన్ ఉపయోగకరంగా ఉంటుందని, క్యాంటీన్లు నాణ్యమైన అల్పాహారం, వస్తువులు ఉండే విధంగా చూడా లని తెలిపారు. మహిళా శక్తి పథకంతో మహిళ సంఘా లకు అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. సోమవారం నాటికి క్యాంటీన్ ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని, ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపు ప్రాజెక్టు అధికారి రామకృష్ణ, ఆసుపత్రి పర్యవేక్షకులు చెన్నకేశవులు, తహసిల్దార్ శ్రీనివాస్ రావు, ఎ. పి. శ్రీనివాస్, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## స్థానిక సమస్యలపై బిజెపి ఉద్యమం

మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

**తాండూర్ ప్రజానావ :**స్థానిక సమస్యలపై భారతీయ జనతా పార్టీ తాండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి ఉద్యమ చేస్తామని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. శుక్రవారం బిజెపి తాండూర్ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్ అధ్యక్షతన స్థానిక సురభి గోదా క్షేత్ర ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి పాల్గొని మాట్లాడారు. తాండూర్ మండలంలోని గ్రామపంచాయతీలలో సమస్యలు పరిష్కరించాలని డ్రైనేజ్, స్ట్రీట్ లైట్స్, పంచాయతీ కార్మికుల వేతనాలు జాప్యం , ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం అండర్ బ్రిడ్జ్ లలో నీరు నిల్వ,శని, బుధవారం సంతలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అర్హులైన ప్రతి ఒక్కరికి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ, మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలని అర్హులైన పేదవారికి ప్రభుత్వ భూములు ఇవ్వాలని మండల కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేశారు.

ఈ సమ స్యలపై మండల కార్యవర్గం తరఫున ప్రజా సమస్యల పరి ష్కారం కోసం ఉద్యమ కార్యచరణ తీసుకోనున్నట్లు తెలిపా రు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలు ముల శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి, సీనియర్ నాయకులు వై తుకారం, సిద్ధం మల్లేష్, మండల ఉపాధ్యక్షులు పుట్ట కుమార్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏమూర్ల ప్రదీప్,మండల అధ్యక్షులు మామిడి విగ్నేష్, నాయకులు తుపాకుల చంద్రయ్య నాగభూషణ్,దుర్గ చరణ్,ఏమూర్ల ప్రవీణ్, కోటి నరేష్,పుప్పాల మహేష్,శంకర్, రమేష్,ఎండి వసీం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ టౌన్ ప్రజానావ :**విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, సరుకుల నిల్వలు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు తాజా కూరగాయలతో ఆహారం అందించాలని, కాల పరిమితి ముగిసిన వస్తువులను వినియోగించకూడదని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. గురుకుల పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, తహసిల్దార్ శ్రీనివాస్ రావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అనిత, వార్డెన్ చంద్రకళ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మబడి ఆదర్శ పాఠశాలలో నాసిరకమైన పనులు

కాంట్రాక్టు పై చర్యలు తీసుకోవాలి

**ఆసిఫాబాద్ టౌన్ ప్రజానావ :**వాంకిడి మండలం లో పాఠశాలల్లో అమ్మబడి ఆదర్శ పన్నుల్లో కాంట్రాక్టులు నాసిరకమైన పనులు చేపడుతున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులకు మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు ఎలక్ట్రికల్ పైపులు, త్రాగునీటి కోసం నల్లలు , పైపులు, సిమెంటు, కాంక్రీట్ ,ఇలా అన్ని నాశరకమైన వస్తువులే వాడుతూ, బడ్జెట్ ను వృధా చేస్తున్నారని అన్నారు. సంబంధిత అధికారులు పన్నుల్లో పర్యవేక్షణలోపించిందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల నాయకులు విలాస్, శంకర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాస్‌తో అను రాఘవపూడి జత

## ఫౌజీని తెరకెకకించే యత్నాలు





టాలీవుడ్‌లో ప్రస్తుతం బిజీగా ఉన్న హీరో అంటే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అని చెప్పక తప్పదు. ఏడాదికి రెండు సినిమాలను విడుదల చేస్తున్నాడు ఈ స్టార్ హీరో. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో సలార్ 2తో పాటు కల్కి పార్ట్, రాజా సాబ్, స్పిరిట్ చిత్రాలు ఉన్నాయి. ఈ సినిమాలు షూటింగ్ కంప్లీట్ చేయడానికి కనీసం ఇంకో సంవత్సరం అయిన పడుతుంది. అయితే ఈ సినిమాలతో పాటు ప్రభాస్ మరో టాలీవుడ్ దర్శకుడికి ఒకే చెప్పిన విషయం తెలిసిందే, పడి పడి లేచే మనసు, సీతారామం, అందాల రాక్షసి చిత్రాల ఫేమ్ హను రాఘవపూడితో 'ఫౌజీ' అనే మూవీ ఒకే చేశాడు ప్రభాస్. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉండగా.. ఈ సినిమా అక్టోబర్ చివరి వారంలో లేదా, నవంబర్‌లో షూటింగ్ మొదలు పెట్టనున్నట్లు తెలుస్తుంది. యానిమల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రభాస్ కాంబోలో వస్తున్న చిత్రం 'స్పిరిట్'. ఈ సినిమాను మొదట 2024 చివరిలో షూటింగ్ ప్రారభించనున్నట్లు చిత్ర దర్శకుడు ప్రకటించాడు. అయితే 'స్పిరిట్' ప్రీ ప్రొడక్షన్ పనులకు మరింత సమయం పడుతుందని తెలుస్తుంది. దీంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుండడంతో ఆ స్థానంలో ఫౌజీ' సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాకు 'ఫౌజీ' అనే టైటిల్ అనుకుంటునట్టు తెలుస్తున్నది. ఫౌజీ అంటే సైనికుడు అని అర్థం. ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారట. అందుకే ఈ టైటిల్ బావుంటుందని బృందం భావిస్తున్నది. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో దర్శకుడు అను రాఘవపూడి ఈ సినిమాను తెరకెక్కించనున్నారట. బ్రిటీష్‌వారి సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించనున్నారట. ఇందులో కథానాయికగా మృణాళ్‌ఠాకూర్ ఖరారైనట్టు వార్తలు వస్తున్నాయి. విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు.




## మధ్యతరగతి ప్రజల జీవితమే..

# పేకమేడలు

నటుడు రాకేష్ వర్రే ఒక పక్క నటుడిగా సినిమాలు చేస్తూ, ఇంకో పక్క కొత్త టాలెంట్ ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కొత్తవాళ్ళకి అవకాశాలు ఇస్తున్నాడు. రాకేష్ వర్రే ఇంతకు ముందు 'ఎవ్వరికీ చెప్పొద్దు' సినిమాతో కథానాయకుడిగా విజయం సాధించాడు. తరువాత క్రేజీ యాంట్స్ అనే ఒక ప్రొడక్షన్ సంస్థని ప్రారంభించి నిర్మాతగా కూడా విజయం సాధించాడు. ఇప్పుడు మళ్ళీ నిర్మాతగా 'పేకమేడలు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమాలో తమిళ నటుడు వినోద్ కిషన్ కథానాయకుడిగా నటిస్తే అనూష క్రిష్ణ అతనికి జంటగా నటించింది. నీలగిరి మామిళ్ల దర్శకత్వం వహించారు. లక్ష్మణ్ (వినోద్ కిషన్) ఇంజనీరింగ్ చదివాడు, పెళ్లయింది, బాబు కూడా వున్నాడు, కానీ భాద్యతలు లేకుండా ఎప్పుడూ మొబైల్‌లో పేకాడుతూ కాలం గడిపేస్తూ ఉంటాడు. పాపం భార్య కష్టపడి సంపాదించి ఇంటిలో దాచుకున్న డబ్బులు వెతికి మరీ తీసుకొని ఖర్చు పెట్టేస్తాడు. చేతిలో ఒక్క రూపాయి కూడా లేకుండానే, పెద్ద రియల్ ఎస్టేట్ డీల్ చేసేవాడిలా పోజులు ఇచ్చి ఒక్కసారిగా లక్షలు సంపాదించాలని అనుకుంటూ ఉంటాడు. ఆ కోవలోనే శ్వేత (రితికా శ్రీనివాస్) పరిచయం అవుతుంది, పరిచయం ఇంకాస్తా దూరం కూడా పోతుంది. ఇల్లు గడవడం కోసం భార్య వరలక్ష్మి (అనూష క్రిష్ణ) ఒక పోలీసాఫీసర్ ఇంట్లో పని చెయ్యడమే కాకుండా, కర్రీ పాయింట్ లాంటిది పెట్టి కష్టపడి డబ్బు సంపాదించాలి, కొడుకుని బాగా చదివించాలి అని అనుకుంటుంది. భార్య, బిడ్డ వారి గురించి ఆలోచన, భాద్యత లేని లక్ష్మణ్ తానొక పెద్ద వ్యాపారవేత్త అని చెపుతూ శ్వేత వెనకాల తిరుగుతూ ఉంటాడు. ఇంతలో అనుకోని సంఘటన ఒకటి జరుగుతుంది, లక్ష్మణ్ బండారం బయట పడుతుంది. శ్వేతకి, లక్ష్మణ్ కి మధ్య వున్న సంబంధం వరలక్ష్మి కి ఎలా తెలిసింది? తెలిసి ఆమె ఏమి చేసింది? శ్వేతకి లక్ష్మణ్ వ్యాపారవేత్త కాదన్న విషయం ఎలా బయటపడింది. భార్య భర్తల మధ్య చివరకి ఏం జరిగింది? ఇవన్నీ తెలుసుకోవాలంటే 'పేకమేడలు' సినిమా చూడాల్సిందే. కొత్త టాలెంట్ కూడా ఈ చిన్న సినిమాలతో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతూ వుంటారు. అలాంటి కోవలోకే వస్తుంది పేకమేడలు' అనే సినిమా. సమాజంలో జరిగే ఒక సంఘటనని ఆధారంగా చేసుకొని ఈ సినిమా కథని రాసుకున్నాడు. ఒక పెద్ద సినిమా బాగోలేకపోయినా, టికెట్ రేట్ ఎక్కువున్నా ప్రేక్షకుడు చూస్తాడు, కానీ వాటితోపాటుగా ఒక్కోసారి చిన్న సినిమాలని కూడా ప్రోత్సహించాలి. మొదటి సగం కొంచెం మామూలుగా వున్నా, రెండో సగం నుండి దర్శకుడు ప్రేక్షకుడిని కథలోకి తీసుకువెళతారు. భర్త వుద్యోగం చేస్తున్నాను అని భార్యని మభ్య పెట్టడం, మళ్ళీ కొన్ని రోజుల తరువాత వుద్యోగం లేదనటం, వాళ్ళిద్దరి మధ్య వాగ్యుద్ధం ఇవన్నీ సహజంగా చిత్రీకరించాడు దర్శకుడు. అలాగే కష్టపడకుండా ఎదో మాయమాటలు చెప్పి డబ్బు సంపాదించాలనుకునే లక్ష్మణ్ లు సమాజంలో ఎంతోమంది వున్నారు. అందుకే అతని పాత్ర ద్వారా చెప్పే సన్నివేశాలు ప్రేక్షకులని ఆకట్టుకుంటాయి. భర్త చెప్తున్న మాయమాటలు భరిస్తూ, ఓర్పుతో కష్టపడుతూ వున్న భార్యలు కొందరైతే, భర్త ఆగడాలు భరించలేక కొంతమంది భార్యలు ఎదురుతిరిగి మహిళా శక్తి ఏంటో కూడా చూపిస్తారు. ఈ సినిమాలో దర్శకుడు భార్యని రెండో కోవలో చూపించడం బాగుంది. ముఖ్యంగా పతాక సన్నివేశాలు సినిమాకి ఎంతో బలం. అలాగే భావోద్వేగాలు కూడా ప్రేక్షకులని ఆకట్టుకుంటాయి. సినిమాలో చాలా సన్నివేశాలు సహజంగా, మనచుట్టూ జరుగుతున్నవిగా కనిపిస్తూ ఉంటాయి. అందుకే 'పేకమేడలు' సినిమా ఆకట్టుకుంటుంది. సినిమాలో కథ, కథనం, భావోద్వేగాలు అన్నీ బాగా పండాయి, దర్శకుడు అవి బాగా చిత్రీకరించాడు. ఇక నటీనటుల విషయానికి వస్తే లక్ష్మణ్ పాత్రలో వినోద్ కిషన్ అతుక్కుపోయాడు. సహజంగా నటించి తన ప్రతిభని చూపించాడు. ముఖ్యంగా పతాకసన్నివేశంలో అదరగొట్టాడు. ఇక అనూష క్రిష్ణ కూడా వినోద్ కిషన్ కి పోటీగా ఎంతో అద్భుతంగా నటించింది. అసలు ఆమెని చూస్తే నిజంగానే వరలక్ష్మి అనే ఆమె వుంది అన్నంత సహజంగా నటించింది. పతాక సన్నివేశాల్లో భర్తపై తిరుగుబాటు చేసే భార్యగా ప్రేక్షకులతో చప్పట్లు కొట్టేంత బాగా చేసింది. రితికా శ్రీనివాస్ తన పాత్రకు తగ్గట్టుగా చేసింది. మిగతా పాత్రల్లో తమ పాత్రల పరిధి మేరకు చేశారు. రెండో సగంలో వచ్చే పాటలో మంచి భావుకత వుంది. సంగీతం, ఛాయాగ్రహణం బాగున్నాయి.





# నాని, శ్రీకాంత్ ఓదెల కాంబో

## హీరోయిన్ జాన్వీ కపూర్ అంటూ వార్తలు

'దసరా' సినిమా కాంబోలో మరో సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి మరో సినిమా చేయబోతున్నారు. ఇందులో కథానాయికగా జాన్వీ కపూర్‌ని ఎంచుకొన్నట్లు వార్తలొస్తున్నాయి. చిత్రబృందం అధికారికంగా ఈ విషయంపై ఇంకా స్పందించకపోయినా జాన్వీ ఎంట్రీ దాదాపు ఖాయమేనని తెలుస్తోంది. జాన్వీకి మంచి క్రేజ్ ఉంది. తెలుగులో రెండు భారీ చిత్రాల్లో అవకా శం అందుకుంది. అయితే ఇప్పటికీ ఏదీ ప్రేక్షకుల ముందుకు రాలేదు.ప్రస్తుతం 'దేవర' షూటింగ్ తుది దశలో ఉంది. రామ్ చరణ్–బుచ్చిబాబు కాంబోలో రూపు దిద్దుకొంటున్న సినిమాలోనూ ఆమె కథానాయిక. 'పుష్ప 2'లో ఐటెమ్ సాంగ్ కోసం జాన్వీ పేరు తెరపైకి వచ్చింది. అయితే ఇప్పుడు నాని అభిమానులు మరో చర్చ లేవనెత్తారు. నాని పక్కన జాన్వీ ఏమిటన్నది నేచురల్‌స్టార్ ఫ్యాన్స్ ప్రశ్న. 'నాని అన్నా.. నీకు జాన్వీ సెట్ కాదు..' అంటూ కొంతమంది ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా సలహాలు ఇస్తున్నారు. జాన్వీ అక్కలా ఉంటుందని కొంతమంది సెటైర్లు విసురుతున్నారు. 'దసరాలో కీర్తి సురేష్‌తో నీ జోడీ బాగుంది కదా, తననే తీసుకోండి' అంటున్నారు. 'హాయ్ నాన్న'లో మృణాల్ విషయంలో తప్పు చేశాడన్నది నాని అభిమానుల వాదన. ఆ సినిమాలో మృణాల్‌తో నాని కెమిస్ట్రీ మిస్ మ్యాచ్ అయ్యిందని, నాని పక్కన మృణాల్ వయసు ముదిరిన పిల్ల లా కనిపించిందన్న కామెంట్లు వినిపించాయి. జాన్వీ విషయంలోనూ అదే జరుగుతుందన్నది అభిమానులు బెంగపడుతున్నారు. మరి నాని నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.




## రాజ్‌తరుణ్ కొత్త సినిమా పురుషోత్తముడు


ఒక వైపు లావణ్య వివాదం నడుస్తుంటే.. మరోవైపు తన సినిమాలను టాలీవుడ్ యువ నటుడు రాజ్ తరుణ్ చకచకా పూర్తి చేస్తున్నాడు. ఇప్పటికే భలే ఉన్నాడే సినిమాతో బిజీగా ఉన్న ఈ కుర్ర హీరో మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. రాజ్‌తరుణ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'పురుషోత్తముడు'. ఈ సినిమాకు రామ్ భీమన దర్శకత్వం వహిస్తుం డగా.. శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 26న ప్రేక్షకుల ముందుకు రా నుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఒక గ్రామం కోసం.. అందులో ఉన్న ప్రజల కోసం డబ్బున్న ఒక కుర్రాడు.. తన అంతస్తును, హోదాను పక్కనపెట్టి ఏం చేశాడు అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. చూస్తుంటే మహేశ్ బాబు శ్రీమంతుడు వైబ్‌లు వస్తున్న కొత్తగా ఉంది. ఇక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా టీజర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో హాసిని సుధీర్ కథానాయికగా నటి స్తుండగా.. మురళీశర్మ, కౌసల్య, ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పీజీ విందా, సంగీతం: గోపీ సుందర్, రచన–దర్శకత్వం: రామ్ భీమన.

# డార్లింగ్ కోసం ప్రియదర్శి పాట్లు



ఓవైపు హాస్య నటుడిగా సినీప్రియుల్ని నవ్విస్తూనే.. 'మల్లేశం', 'బలగం' వంటి విజయవంతమైన సినిమాలతో హీరోగానూ సత్తా చాటారు ప్రియదర్శి. ఇప్పుడాయన.. నభా నటేశ్‌కు జోడీగా నటించిన చిత్రమే డార్లింగ్. అశ్విన్ రామ్ తెరకెక్కించిన ఈ సినిమా విడుదలకు ముందే పాటలు, టీజర్, ట్రైలర్లతో అందరి దృష్టినీ ఆకర్షించింది. రాఘవ (ప్రియదర్శి) ఓ ట్రావెల్ ఏజెన్సీలో ఏజెంట్. అందమైన అమ్మాయిని పెళ్లి చేసుకుని.. ఆమెతో కలిసి పారిస్‌కు హనీమూన్‌కు వెళ్లాలన్నది తన చిరకాల కోరిక. ఈ క్రమంలో తండ్రి (మురళీధర్ గౌడ్) చూసిన సైకాలజిస్ట్ నందిని (అనన్య నాగళ్ల)తో కలిసి ఏడడుగులు వేయడానికి సిద్ధపడతాడు. కానీ, ఆమె ఆఖరి నిమిషంలో ప్రేమించిన వాడితో వెళ్లిపోవడంతో.. ఆ పెళ్లి పీటలపైనే ఆగిపోతుంది. దీంతో జీవితంపై విరక్తి చెందిన రాఘవ ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధపడతాడు. సరిగ్గా అప్పుడే ఆనంది (నభా నటేష్) అతని జీవితంలోకి ప్రవేశిస్తుంది. ఆమె పరిచయమైన కొద్ది గంటల్లోనే రాఘవ ప్రపోజ్ చేయడం.. ఆ వెంటనే పెళ్లి చేసుకోవడం చకచకా జరిగిపోతాయి. కాకపోతే తొలి రాత్రి రోజే ఆనంది చేతిలో చావు దెబ్బలు తింటాడు రాఘవ. దానికి ఆమె మల్టిపుల్ స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్‌తో బాధ పడుతుండటమే కారణం. మరి దీనివల్ల రాఘవ ఎన్ని తిప్పలు పడ్డాడు. ఆనందిలో ఉన్న ఐదు పర్సనాలిటీస్ ఏంటి? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి. మల్టిపుల్ స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ నేపథ్యంలో ఇప్పటి వరకు వచ్చిన సినిమాల్లో ఆ పాయింట్‌ను సీరియస్‌గా చూపిస్తే.. దీంట్లో మాత్రం దాన్ని వినోదాత్మకంగా చూపించే ప్రయత్నం చేశారు. భార్యతో కలిసి పారిస్‌కు హనీమూన్‌కు వెళ్లాలని కలలు కనే కుర్రాడి జీవితంలోకి అపరిచితురాల్లాంటి అమ్మాయి భార్యగా వస్తే ఏమైందనేది క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. ఆరంభంలో కథను తాను అనుకున్నట్లుగా పూర్తిగా వినోదభరితంగా చూపించడంలో పైచేయి సాధించినా.. ద్వితీయార్ధానికి వచ్చేసరికి కథను భావోద్వేగభరితంగా నడిపించాలో.. వినోదాత్మకంగా చూపించాలో అర్థం కాక దర్శకుడు తడబడినట్లు అనిపిస్తుంది. దీనికి తోడు కథానాయిక పాత్రలోని సంఘర్షణను ప్రభావవంతం గా తెరపైకి తీసుకురాలేకపోవడం.. ఆమెకున్న సమస్యను పోగొట్టడానికి హీరో చేసే ప్రయత్నాలు సిల్లీగా మరీ సినిమాటిక్‌గా ఉండటం చిత్ర ఫలితాన్ని దెబ్బతీశాయి. ఈ సినిమా రాఘవ కోణం నుంచి వినోదాత్మకంగా ప్రారంభమైనా చివరికి అది కొనసాగలేదు. రాఘవ పాత్రలో ప్రియదర్శి చక్కగా ఒదిగిపోయారు. తనదైన కామెడీ టైమింగ్‌తో ఆద్యంతం నవ్వించే ప్రయత్నం చేశారు. దీంట్లో నభా నటేష్ ఐదు భిన్నమైన కోణాలున్న పాత్రలో కనిపించింది. ఆ పాత్రల్లోని వేరియేషన్స్‌ను తనదైన నటనతో చక్కగా చూపించింది. ఆమెకు.. దర్శికి మధ్య వచ్చే ఫన్నీ సీన్స్ బాగానే వర్కవుటయ్యాయి. కానీ, తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ అంతగా కుదర్లేదనిపిస్తురది. అనన్య నాగళ్ల, మురళీధర్ గౌడ్ తదితరుల పాత్రలు పరిధి మేరకు ఉంటాయి. సుహాస్, బ్రహ్మానందం, నిహారిక కొణిదెల తళుక్కుమన్నారు.

# మైక్రోసాఫ్ట్..



# ఆపరేటింగ్ సర్వర్లు బ్రేక్ డౌన్

- ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులకు బ్రేక్
- ఆపరేటింగ్ సిస్టమ్ దెబ్బతినడంతో పలు కంపెనీల్లో సమస్యలు

**న్యూయార్క్, జూలై 19 :** మైక్రోసాఫ్ట్.. ఆపరేటింగ్ సర్వర్లు బ్రేక్ డౌన్ కావటంతో.. ప్రపంచ వ్యాప్తంగా విమాన సర్వీసులకు బ్రేక్ పడింది. అమెరికా, ఆస్ట్రేలియాల్లో దేశాల్లో ఎక్కడి విమానాలు అక్కడే ఆగిపో గా.. ఇండియాలో మాత్రం కొన్ని ఎయిర్ పోర్టుల్లో టికెట్ల బుకింగ్ కాకపోవటం వంటి సమస్యలు తలెత్తాయి. కంప్యూటర్లలో మైక్రోసా ఫ్ట్ సాఫ్ట్ వేర్ ద్వారా ఆపరేటింగ్ చేసే అన్ని కంపెనీల్లో ఇదే సమస్య తలెత్తింది. మైక్రోసాఫ్ట్ సేవలకు అంతరాయం కలిగింది. ప్రపంచ వ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ క్రౌడ్ స్ట్రైక్ సమస్య ఏర్పడింది. దీంతో మైక్రోసాఫ్ట్‌కు సంబంధించిన పలు సేవలు నిలిచిపోయాయి. ఫలి తంగా పలు సాఫ్ట్ వేర్ సంస్థలతోపాటు బ్యాంకులు, విమాన సర్వీ సులు నిలిచిపోయాయి. ఇండియాలో కూడా సమస్య ఏర్పడింది. ఇండియాకు చెందిన పలు ఎయిర్ లైన్స్ ఇండిగో, ఆకాశ, స్పైస్ జెట్ విమానాలు ఉదయం 10.45 గంటల నుంచి నిలిచిపోయా యి. మైక్రోసాఫ్ట్ విండోస్ ఆధారంగా పనిచేసే ల్యాప్‌టాప్‌లు, మైక్రోసాఫ్ట్ 360 ఆధారంగా పనిచేసే సర్వీసులపై ఎక్కువగా ప్రభావం చూపింది. అంతేకాదు ఈ సర్వీసులను పొందుతున్న బ్యాంకులు, మీడియా సంస్థల్లో పనులు నిలిచిపోయాయి. మైక్రో సాఫ్ట్ సర్వర్లు పనిచేయకపోవడం వల్లనే ఈ సమస్య తలెత్తి ప్రపంచవ్యాప్తంగా విండోస్ ల్యాప్ టాప్ లు పనిచేయడం లేదని టెక్నాలజీ నిపుణులు చెబుతున్నారు. దీనిపై సోషల్ మీడియాలో ఫిర్యాదు కూడా చేస్తున్నారే?. తమ ల్యాప్ టాప్ సైబర్ దాడులకు సైతం గురయ్యాయని యూజర్లు గగ్గోలు పెడుతున్నారు. క్లౌడ్-ఆధారిత సర్వీసులలోయూజర్లు సమస్యలను ఎదుర్కొంటు న్నారు. అవుట్టేజ్ డిటెక్షన్ ప్లాట్ఫారమ్ డౌన్ డిటెక్టర్ కు ప్రపంచవ్యాప్తంగా ఈ సర్వీసుల అంతరాయం కలిగింది. 74 శాతం మందియూజర్లు మైక్రోసాఫ్ట్ స్టోర్లోకి లాగిన్ అవ్వడంలో ఇబ్బందిని ఎదుర్కొంటున్నా రు. అయితే 36శాతం మంది యూజర్లు యాప్ లో సమస్యలను ఎదుర్కొంటున్నారు. అంతేకాదు మైక్రోసాఫ్ట్ విండోస్ ఓఎస్‌తో పనిచేసే ల్యాప్‌టాప్‌లు ప్రపంచవ్యాప్తంగా షట్ డౌన్ అవుతున్నాయి. యూజర్లు బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్లోపాన్ని ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ఉదయం 10.30 గంటల తర్వాత చాలా మంది యూజ ర్లు ల్యాప్ టాప్‌లు రీస్టార్ట్ అవడం ప్రారంభించాయి. మొదట్లో మామూలు అప్డేట్ వల్ల ఇలా జరుగుతోందని అనుకున్నారంతా.. అయితే దాదాపు అన్ని విండోస్ ల్యాప్ టాప్ లలో ఈ పరిస్థితి ఒకదని తర్వాత ఒకటి కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. ల్యాప్‌టాప్‌లు రీస్టార్ట్ అవుతున్నాయి.. మళ్లీమళ్లీ అప్డేట్ అవడంతో పాటు బ్లూ స్క్రీన్ కనిపించింది.



## బైడెన్ పట్ల డెమోక్రట్లలో అసహనం

- అభ్యర్థిత్వం మార్చాలన్న డిమాండ్
- తప్పుకుంటేనే మంచిదన్న ఒబామా
- కమలాహ్యారిస్ వైపు అందరి చూపు

**వాషింగ్టన్, జూలై 19 :** అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఉత్కంఠ రేపుతున్నాయి.. ఓ వైపు దాడి తర్వాత మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో దూకుడుతో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.. మ-రోవైపు ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ కూడా ప్రచారాన్ని నిర్వహిస్తున్నప్పటికీ.. డెమోక్రాట్లలో ఆయన ఆరోగ్య పరిస్థితి పార్టీలో టెన్షన్ పుట్టి స్తోంది.. ఇలా అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ అధికార డెమోక్రాటిక్ పార్టీలో తీవ్ర గందర గోళం నెలకొంది. ప్రస్తుత అధ్యక్షుడు, డెమోక్రా టిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి జో బైడెన్ తీరు, వ్యవ హార శైలి పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ.. ఆయనను మార్చాలనే డిమాండ్లు సొంత పార్టీలోనే వెల్లువెత్తుతున్నాయి. బైడెన్‌కు ప్రత్యా మ్నాయం కమలా హ్యారీస్ అన్న విషయం బాగా వినిపిస్తోంది. ఈ విషయాన్ని బైడెన్ వర్గాలు కూ డా నిజమే అన్నట్లు తలూపుతున్నారు. దాదాపు చాలా మంది బైడెన్ కంటే కమలా హ్యారిస్ బెటర్ అంటూ పేర్కొంటుండటం సంచలనంగా మారింది..ఈ ఏడాది నవంబర్‌లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ తరపున జో బైడెన్ మరోసారి రేసులో పాల్గొనేం దుకు ఆసక్తిగా ఉన్న విషయం తెలిసిందే. అయి తే ఇటీవల ఆయన మతిమరుపు సమస్యతో బాధపడుతున్నారు. పలుమార్లు సభల్లో వింతగా ప్రవర్తించారు. దీనికి తోడు ప్రత్యర్థి రిపబ్లికన్ నేత ట్రంప్.. ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తు న్నారు. దీంతో బైడెన్ కు వ్యతిరేకంగా డెమోక్రా ట్లలో అసహనం వ్యక్తం అవుతోంది. ఎన్నికల్లో పోటీ చేసే అంశంపై జో బైడెన్ పునరాలో చించాలని భావిస్తున్నట్లు మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తెలిపారు. బైడెన్ విజయావకా శాలు సన్నగిల్లినట్లు ఒబామా అంచనా వేస్తున్నా రు. బైడెన్ తన అభ్యర్థిత్వాన్ని మరోసారి ఆలో చించాల్సి వస్తుందన్నారు. వాషింగ్టన్ పోస్టుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒబామా ఈ అభిప్రా యాన్ని వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని తమ పార్టీ నేతలకు కూడా చెప్పినట్లు ఒబామా పేర్కొన్నారు. ఒబామా దేశాధ్యక్షుడిగా ఉన్న సమయంలో.. 2009 నుంచి 2017 వరకు జో బైడెన్ ఉపాధ్యక్షుడిగా చేశారు. ఈసారి రేసు నుంచి బైడెన్ తప్పుకోవాలని చాలా మంది డెమోక్రాట్లు అభిప్రాయ పడుతున్నారు. ఇక ఒబామా కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం గమనార్హం. ప్రస్తుతం బైడెన్ కోవిడ్‌తో బాధపడుతున్నారు. ఆయన తన ఇంట్లోనే ఉ న్నారు. కానీ తన వయసు, ఫిట్‌నెస్ విషయంలో వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. వైట్‌హౌజ్‌కు రేసులోనే ఉన్నట్లు కూడా వెల్లడిం చారు. గతవారం రిపబ్లికన్ ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన డిబేట్‌లో బైడెన్ తడబడ్డారు. కొన్నిసార్లు అసంబద్ధమైన వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలు డెమోక్రాట్లను కలవరానికి గురిచేస్తున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షుని గా సర్వీస్ చేసేందుకు ఆయన సమర్థత సరిపో దనే మాట వినిపిస్తోంది. అంతేకాకుండా ఇటీవ ల న్యూస్ ఏజెన్సీలు జరిపిన సర్వేలు కూడా బైడెన్‌కు ప్రత్యామ్నాయం కమలా హరీస్ అని చెబుతున్నాయి. ఈ సర్వేల్లో ట్రంప్-బైడెన్ ఇద్దరి కంటే 6 పాయింట్ల ముందంజలో కమలా హరీస్ ఉన్నారట. డెమోక్రాట్లలోని 10మందిలో ఆరుగు కమలా హ్యారిస్ కు మద్దతు తెలపగా.. ఇద్దరు సూటవ్వరని.. మరో ఇద్దరు తెలియదని చెప్పినట్లు ఓ సర్వే తెలిపింది.. మెజారిటీ డెమొ క్రాట్‌లు కమలా హరిస్ వైపు నిలుస్తుండటం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.. ఈ క్రమంలోనే అధ్యక్ష ఎన్నికల బరి నుంచి తప్పుకోవాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై ఒత్తిడి పెరుగుతోంది. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను ఓడించే సత్తా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌కు ఉందని పలువురు ఆమెకు మద్దతు తెలుపుతున్నారు.

## ఒకేసారి రుణమాఫీ హామీ ఏమయ్యింది

- రైతుల్లో ఆందోళన మిగిల్చిన కాంగ్రెస్
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్, జూలై 19 :** రైతులకు కేసీఆర్ ఆనందాన్నిస్తే.. కాంగ్రెస్ ఆందోళన మిగిల్చిందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని విమర్శించారు. ఒకేసారి రుణమాఫీ చేస్తామన్నా హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతుల రు-ణమాఫీ కోసం రూ.6 వేల కోట్లు మాత్రమే విడుదల చేశారన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసింది గోరంత.. కొండంతలుగా గొప్పలు చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు వివేకానంద, కోవాలక్ష్మితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ హయాంలో మొదటి విడుతలో 35 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్లు చెల్లించామన్నారు. ఆంక్షల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీని కొందరికే పరిమితం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయన్నారు. రైతుభరోసా కింద రైతులకు వెంటనే పెట్టుబడిసాయం అందించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ నేతల సంబురాల్లో సిద్దిపేట కలెక్టర్ పాల్గొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. వ్యవసాయాన్ని పండుగ చేసింది కేసీఆర్ మాత్రమేనని వెల్లడించారు. రైతుబంధు కింద కేసీఆర్ రూ.70 వేల కోట్లు ఇచ్చారని గుర్తుచేశారు. 3 కోట్ల టన్నుల ధాన్యాన్ని కేసీఆర్ హయాంలో రైతులు పండించారని తెలిపారు. రైతులకు కేసీఆర్ ఆనందాన్నిస్తే.. కాంగ్రెస్ ఆందోళన మిగిల్చిందని విమర్శించారు. కేసీఆర్ కట్టించిన రైతు వేదికల్లో కాంగ్రెస్ సంబురాలు చేసిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులకు బూతులు తప్ప రైతులపై శ్రద్ధలేదని విమర్శించారు. సీఎం హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి అబద్దాలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే వివేకానంద విమర్శించారు. ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారని చెప్పారు. కేసీఆర్ ఏం చేశారో రైతులకు తెలుసని వెల్లడించారు. కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. రైతు భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ఎమ్మెల్యే కోవాలక్ష్మి ప్రశ్నించారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన తర్వాత ప్రభుత్వం నుంచి అభివృద్ధికి ఒక్క పైసా రాలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సీఎంలా వ్యవహరించాలి తప్ప.. పీసీసీ అధ్యక్షుడిగా కాదన్నారు. కేసీఆర్ హయాంలో అందరు ఎమ్మెల్యేలను ఒకేలా చూశారని గుర్తుచేశారు.

## పెద్దవాగుకు భారీ గండి

- వరద ఉధృతికి కొట్టుకుపోయిన పశువులు
- కొండలు, గుట్టలపై తలదాచుకున్న ప్రలు
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి
- చర్ల వద్ద తాపేరుకు వరద ఉధృతి
- అధికారులను అప్రమత్తం చేసిన ప్రభుత్వం

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 19 :** భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి సమీ పంలో పెద్దవాగు ప్రాజెక్టుకు గురువారం రాత్రి భారీ గండి పడింది. దీంతో నీళ్లన్నీ దిగువకు వెళ్లడంతో ప్రాజెక్టు ఖాళీ అయింది. ప్రాజెక్టు కట్ట తెగి వందల సంఖ్యలో పశువులు కొట్టుకు పోయాయి. వరద ప్రవాహానికి వేల ఎకరాల్లో పంట దెబ్బతింది. పలు గ్రామాల ప్రజలు కొండలు, ఎత్తయిన భవనాల్లో రాత్రంతా తలదాచుకున్నారు. ఏం జరుగుతుందో తెలి యక పరుగులు తీశారు. గ్రామాల్లో రాకపో కలకు అంతరాయం ఏర్పడటంతో సహాయక చర్యలకు వీలు లేకుండా పోయింది. ఎగువ ప్రాంతాల నుంచి వరద చేరడంతో భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరు గుతోంది. గురువారం 20 అడుగులు వద్ద ఉ న్న వరద.. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి 24.5 అడుగులకు చేరింది. గోదావరికి ఎగువ ప్రాంతంలో ఉన్న పేరూరు లో ఉదయం 9 గంటలకు 40.86 అడుగులు నమోదైంది. ఇంద్రావతి, పేరూరు వైపు నుంచి వరద భద్రాచలం గుండా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో భద్రాచలంలో ప్రమాద స్థాయికి వరద చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 43 అడుగులు వరద వస్తే మొద టి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. 48 అడుగులకు వస్తే రెండు, 53 అడుగులకు వస్తే మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేయ నున్నారు. గోదావరి ప్రాంతంలో వర్షం కురవ డంతో వాగులు వంకలు పొంగిపొర్లుతు న్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయి లో పనిచేస్తున్న సెక్టోరియల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. గజ ఈతగాళ్లు, పడ వలు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపుచర్ల మండ లంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరుగుతోంది. ఎగువన ఉన్న చత్తీస్‌గఢ్‌లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో శుక్రవారం 24 గేట్లు ఎత్తి 59 వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువన గోదావరికి విడుదల చేస్తున్నా రు. ప్రాజెక్టుకు ఎగువ నుంచి 60,297 క్యూ సెక్కుల వస్తోంది. ప్రాజెక్టులో క్రమేపీ వరద ఉధృతి పెరుగుతున్నట్లు ప్రాజెక్టు ఏఈ ఉ పేందర్ తెలిపారు. మరో పక్క చింతవాగు, పగిడి వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దక్షిణ, ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనం గా మారింది. రానున్న 12 గంటల్లో ఇది వాయుగుండంగా మారే అవకాశముందని హైదరాబాద్ వాతావ రణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తె లంగాణలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షా లు కురిసే అవకాశముందని వెల్లడించింది.



## గ్రూప్-2 పరీక్షలు వాయిదా

### ఆగస్ట్ నుంచి డిసెంబర్‌కు వాయిదా వేస్తూ నిర్ణయం


**హైదరాబాద్, జూలై 19 :** గ్రూప్-2 పరీక్షలను తెలం గాణ సర్కార్ వాయిదా వేసింది. ఆగస్టులో నిర్వహించాల్సిన పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహిం చాలని మొదట నిర్ణయించగా నిరుద్యోగుల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో పరీక్షల తేదీలను మార్చింది. డీఎస్సీ పరీక్షలు జులై 18నుంచి ఆగస్టు 5వరకు ఉండటం వెంటనే గ్రూప్-2పరీక్షలు ఉండడంతో అభ్యర్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిం ది. దీంతో పలు ధర్నాల అనంతరం పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యం తీసుకుంది. డిసెంబర్‌లో నిర్వహించనున్న గ్రూప్-2 రాతపరీక్షల తేదీలను త్వరలోనే వెల్లడిం చనున్నారు. గ్రూప్-2 వాయిదాతో పాటు పోస్టుల సంఖ్య పెంచాలని గత నెల రోజులుగా నిరుద్యోగు లు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. కొద్ది రోజుల క్రితం టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడిం చి తమ నిరసన వ్యక్తం చేశారు. దీంతో పాటు ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్‌నగర్, దిల్‌సు ఖ్‌నగర్‌లో నిరుద్యోగులు పలు రకాలుగా నిరసనలు వ్యక్తం చేశారు. నిరసనలు, ఆందోళనల్లో పాల్గొన్న నిరుద్యోగులపై పోలీసులు ఉక్కుపాదం మోపి లాఠీలు ఝుళిపించారు. ఇటీవలే అశోక్‌నగర్‌లో అర్ధరాత్రి వేళ భారీ నిరసన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. మొత్తం 783 పోస్టుల భర్తీకి గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడింది. ఈ పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వాయిదాతో పాటు పోస్టులు కూడా పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నా రు. 2వేల పోస్టులు అదనంగా పెంచాలని నిరుద్యోగుల డిమాండ్. మరి పోస్టులు పెంచుతా రా..? లేదా అనే దానిపై అనుమానం ఉందని నిరు ద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పాత కోహ్లీని కాదు.. భయపడకండి

## బీసీసీఐతో విరాట్



**ముంబై :** విరాట్ కోహ్లి, గౌతమ్ గంభీర్.. భారత క్రికెట్‌లో స్టార్ ప్లేయర్లుగా చరిత్రకెక్కారు. లెక్కలేని రికార్డులు సాధించా రు. 2011 వన్డే ప్రపంచకప్ విజేత జట్టులో సభ్యులుగా ఉన్నారు. దూకుడుగా ప్రత్యర్థిపై మీదకు దూసుకెళ్లే ఈ ఇద్దరూ ఢిల్లీకి చెందినవాళ్లే. 2006లో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో కోహ్లి అరంగేట్రం చేసినప్పుడు గంభీర్ ఢిల్లీ యూనిట్‌లోనే ఉన్నాడు. కోహ్లి-గంభీర్ ఆదిలో మంచి మిత్రులుగా ఉన్నారు. 2009లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో తనకి వచ్చిన ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గంభీర్.. కోహ్లికి అందించాడు. 224 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంలో కోహ్లి పాత్ర కీలకమని, తొలి సెంచరీ చేసిన యువ విరాట్‌కు గంభీర్ తన అవార్డు ఇచ్చాడు. మరోవైపు గంభీర్ కోహ్లి కెప్టెన్సీలోనే తన టెస్టు కెరీర్ ముగింపు పలికాడు. అయితే ఎన్నో ఏళ్లు కలిసి క్రికెట్ ఆడిన వీరిద్దరి మధ్య గొడవల ట్రాక్ రికార్డు కూడా గొప్పగానే ఉండటం గమనార్హం. ఐపీఎల్‌లో కోహ్లి-గంభీర్ గొడవ పడిన సందర్భాలు చాలా ఉన్నాయి. 2013, 2015లో వీరిద్దరు తీవ్ర వాగ్వాదం చేసుకున్నారు. ఇక 2023లో కోహ్లి-గంభీర్ గొడవను క్రికెట్ అభిమానులు సులువుగా మరిచిపోలేరు. లక్నో మెంటార్‌గా ఉన్న గంభీర్- ఆర్సీబీ బ్యాటర్ కోహ్లి మ్యాచ్ అనంతరం ఒకరిపైనొకరు దూసుకెళ్లారు. కాగా, ఇంతటి రచ్చ అనంతరం విరాట్ కోహ్లి, గౌతమ్ గంభీర్ తిరిగి కలిసి పనిచేయనున్నారు. రాహుల్ ద్రవిడ్ స్థానంలో గంభీర్ టీమిండియా కోచ్‌గా ఎంపికైన విషయం తెలిసిందే. శ్రీలంక పర్యటనతో గంభీర్ కోచ్ బాధ్యతలు మొదలుపెట్టనున్నాడు. అయితే లంకతో వన్డే సిరీస్‌లో కోహ్లి కూడా ఆడనున్నాడు. వీరిద్దరు తిరిగి భారత్ తరపున ఒకటిగా పోరాడనున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య మళ్లీ గొడవలు ఏమైనా జరుగుతాయేమో అని అభిమానులతో సహా బీసీసీఐ పెద్దలు ఆందోళన చెందుతున్నారు. అయితే అలాంటి భయాలు, ఆందోళనలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, గతంలో గంభీర్‌తో జరిగిన గొడవలను మరిచిపోయానని బీసీసీఐకి విరాట్ కోహ్లి వివరణ ఇచ్చాడు. భారత జట్టు ప్రయోజనం కోసం ఇద్దరం కలిసి పనిచేస్తామని, అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ట్రై చేస్తామని కోహ్లి చెప్పాడు. గంభీర్‌తో ఎలాంటి విభేదాలు ఉండవని బీసీసీఐ పెద్దలకు కోహ్లి హామీ ఇచ్చాడు.



# నితీశ్‌రెడ్డికి బీసీసీఐ బంపరాఫర్

**ముంబై :** శ్రీలంక పర్యటనకు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఊహించనట్లుగానే నయా కోచ్ గౌతమ్ గంభీర్ మార్క్ జట్టుపై స్పష్టంగా కనిపించింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలో సెలక్షన్ కమిటీ సీనియర్ల ఆటగాళ్లను కొనసా గిస్తూ యువకులకు అవకాశం ఇచ్చింది. జులై 27 నుంచి ప్రారంభంకానున్న మూడు టీ20ల సిరీస్‌కు సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్‌గా నియమించింది. జట్టులో కొనసాగుతున్నప్పటికీ హార్దిక్ పాండ్యకు సారథి బాధ్యతలు అందివ్వ లేదు. వైస్ కెప్టెన్‌గానూ ఎంపికకాలేదు. ఇటీవల జింబాబ్వే పర్యటనను విజయవంతం గా ముగించిన శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేయడం గమనార్హం. ఇక ఆగస్టు 2 నుంచి మొదలయ్యే మూడు వన్డేల సిరీస్‌కు రోహిత్ శర్మ సారథ్యంతో జట్టును బీసీసీఐ ప్రకటించింది. వన్డే సిరీస్‌కు సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య ఇద్దరూ జట్టులో లేరు. అయితే వారిద్దరిని విశ్రాంతి కోసమే పక్కనపె ట్టలేదని సమాచారం. టీ20ల్లో చెలరేగే సూర్య కు వన్డే ఫార్మాట్‌లో పేలవమైన రికార్డు ఉంది. 37 వన్డేలు ఆడిన సూర్య 25 సగటుతో 773 పరుగులే చేశాడు. గత వన్డే వరల్డ్ కప్‌లో అతని ప్రదర్శనపై పెద్దఎత్తున విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు హార్దిక్ టీ20ల్లో పునరాగమనం చేసినప్పటికీ వన్డే ఫార్మాట్‌కు తగ్గట్లుగా ఫిట్‌గా లేడని తెలుస్తోంది. పది ఓవర్ల పాటు బౌలింగ్ చేసి, బ్యాటింగ్ చేసేలా సన్న ద్ధమైన తర్వాతే హార్దిక్ పరిగణించాలని బీసీసీఐ చూస్తోంది. హార్దిక్ దేశవాళీ క్రికెట్‌లో తన ఫి ట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సి ఉంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోనే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ నేపథ్యంలో హార్దిక్, సూర్యను వన్డే జట్టు నుంచి తప్పించారని తెలుస్తోంది. వాళ్ల స్థానంలో ఇతరులకు అవకాశం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. ఇక టీ20లకు రిటైర్మెంట్ ఇచ్చిన రవీంద్ర జడేజాను వన్డేలకు కూడా పక్కనపెట్టింది. స్పిన్ ఆల్‌రౌండర్లగా అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్‌ను మరింత రాటుదేల్చాలని యోచిస్తోంది. అయితే బీసీసీఐ పేస్ ఆల్‌రౌండర్ కోసం ప్రత్యేక దృష్టిసారించింది. హార్దిక్‌కు ప్రత్యామ్నాయ ఆల్‌రౌండర్‌ను అతిత్వరగా సిద్ధం చేయాలని చూస్తోంది. ఈ క్రమంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డిని బీసీసీఐ ఆల్‌రౌండర్‌గా పరిగణిస్తున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన నితీశ్ జింబాబ్వే పర్యటనకు తొలుత ఎంపికయ్యాడు. కానీ గాయం కారణంగా జట్టు నుంచి తప్పుకున్నాడు.



## రెండు వందల శాతం శ్రమిస్తా..
# పతకం తెస్తా : పీవీ సింధూ

**న్యూఢిల్లీ :** పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నానని, కచ్చితంగా సాధిస్తానని భారత స్టార్ షట్లర్ పీవీ సింధు పేర్కొంది. హ్యాట్రిక్ మెడల్స్ సాధించడం అంత తేలికైన విషయం కాదని, కానీ 200 శాతం శ్రమించి సత్తాచాటుతానని తెలిపింది. మరో ఎనిమిది రోజుల్లో విశ్వక్రీడలు ప్రారం భం కానున్న విషయం తెలిసిందే. జులై 26 నుంచి మొదలయ్యే ఈ మహా సమరం ఆగస్టు 11 వరకు కొనసాగనుంది. టోక్యో ఒలింపిక్స్‌లో సాధించిన ఏడు పతకాల కంటే మించి మెడల్స్ సాధించాలనే పట్టుదలతో భారత క్రీడాకారులు పారిస్‌కు సిద్ధమయ్యారు. పతకాల వేట కోసం భారత్ నుంచి 117 మంది బరిలోకి దిగుతున్నారు. గత రెండు ఒలింపిక్స్ పతక విజేత పీవీ సింధు మరోసారి భారత్‌కు పతకాన్ని తెస్తుందని దేశమంతా ఆమెపై ఆశతో ఉంది. 2016 రియో ఒలింపిక్స్‌లో రజతం సాధించిన సింధు, గత టోక్యో విశ్వక్రీడల్లో కాంస్యం నెగ్గింది. అయితే కామెన్వెల్త్ క్రీడల అనంతరం సింధు ఫామ్ కోల్పోయింది. గాయం నుంచి కోలుకుని పునరాగమనం తర్వాత తనపై ఉన్న అంచనాలకు తగ్గట్లుగా సత్తాచాలేకపోతుంది. అప్పటి నుంచి ఒక్క టైటిల్ కూడా గెలవలేదు. కానీ విశ్వక్రీడల వేదిక అంటే తాను 200 శాతంతో సత్తాచాటుతానని, స్వర్ణం సాధిస్తానని పీవీ సింధు పేర్కొంది. 'మూడో పతకం తప్పక నాకు ప్రేరణనిస్తోంది. గోల్డ్ మెడల్ లక్ష్యంగా పోరా డతా. ఒలింపిక్స్‌లో బరిలోకి దిగితే 200 శాతం ప్రదర్శన చేస్తా. హ్యాట్రిక్ పతకాలు సాధించడం అంత సులువైన విషయం కాదు. కానీ దేశం ఆశల ను నెరవేరుస్తా. మూడో పతకం సాధిస్తా. నా మనసంతా స్వర్ణం గెలవ డంపైనే ఉంది. ఇదే నాకు ప్రేరణ, విశ్వాసాన్ని అందిస్తుంది" విశ్వక్రీడలు అంటే విపరీతమైన పోటీ ఉంటుంది. టాప్ 10-15 మంది ప్లేయర్లు ఒకే ప్రమాణాలతో ఆడతారు. ఒలింపిక్స్‌లో పాయింట్లు సాధించడం అంత తేలిక కాదు. ప్రతి పాయింట్ కోసం తీవ్రంగా శ్రమించాలి. చిన్న పొరపాటు అన్నింటిని మార్చేస్తుంది" అని పీవీ సింధు తెలిపింది.



# క్రీడారంగంలో సమూలమార్పుకు కృషి

## స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

**హైదరాబాద్ స్పోర్ట్స్ ప్రజానావ :** తెలంగాణ రాష్ట్రంలో క్రీడా అభివృద్ధి క్రీడాకారుల సంక్షేమం కొరకు క్రీడా రంగంలో మౌలిక మార్పుల కొరకు సమిష్టిగా కృషి చేద్దామని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కే.శివసేనారెడ్డి పిలుపునిచ్చారు. ఈరోజు స్పోర్ట్స్ అథారిటీ ప్రధాన కార్యదర్శి ఎల్బీ స్టేడియంలో ఆయన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోనీ బాలాదేవి మరియు ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు గత పది ఏళ్ల నుండి కుంటుపడిన అన్ని రంగాల మాదిరిగానే క్రీడారంగంలో కూడా సమూలమార్పు రావాలని, తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి,క్రీడాకారుల సంక్షేమానికి మంచి జరగాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కార్యకలపాలు ద్విగుణికృతము కావాల్సిన అవసరం ఉందని ఇందుకు స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది,కోచులతోపాటు క్రీడా సంఘాలు, యావత్ తెలంగాణ క్రీడా సమాజం లోని ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఎల్బీ స్టేడియంలో కోచింగ్ ఇస్తున్న వివిధ క్రీడాంశాల గురించి ఆయన తిరిగి వివరాలు తెలుసుకున్నారు. మరింత మెరుగైన శిక్షణ ఇచ్చి భావి క్రీడాకారులను చాంపియన్లుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ఎల్బీ స్టేడియంలో ప్రస్తుతం ఉన్న స్కేటింగ్ రింక్ ను మార్చి బాస్కెట్ బాల్ స్టేడియం నిర్మించాలన్న ప్రతిపాదనపై ఆయన సమీక్షిస్తూ స్కేటింగ్ రింక్ ను అక్కడ్నుంచి మార్చకుండా, బాస్కెట్ బాల్ స్టేడియానికి అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసారు.ఆ స్థలంలో నిర్మించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు . ఇందుకోసం అవసరమైన పనులు చేపట్టడానికి దాదాపు ఒక కోటి 20 లక్షలు మంజూరు చేశారు. అదేవిధంగా అంతర్జాతీయ స్థాయిలో స్కేటింగ్ రింక్ ను తీర్చిదిద్దాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఆయన వెంట వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోనీ బాలాదేవి తోపాటు డిప్యూటీ డైరెక్టర్లు శ్రీమతి అనురాధ, రవీందర్ సూర్యలత శ్రీలత, చంద్రారెడ్డి పాల్గొన్నారు



# ఓ ఇంటివాడైన క్రికెటర్ దీపక్ హుడా

**న్యూఢిల్లీ :** టీమిండియా క్రికెటర్ దీపక్ హుడా ఈనెల 15న ఓ ఇంటివాడయ్యాడు. దాదాపు నాలుగు రోజుల తర్వాత శుక్రవారం (19-07-2024) తన పెళ్లి ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల మధ్యలో వివాహం జరిగినట్లుగా పేర్కొన్నాడు. కానీ తన భార్య పేరును మాత్రం బయ టపెట్టలేదు. ఫొటోల్లో మాత్రం కొత్త జంట సంతోషంగా కనిపించారు. రెడ్ కలర్ డ్రస్‌లో నవదంపతులిద్దరూ మెరిసిపోయారు. హిందూ సంప్రదాయం ప్రకారం ఇద్దరి వివాహం జరిగింది. 29 ఏళ్ల దీపక్ హుడా హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన వాడు. ప్రేమికురాలిని వివాహం చేసుకునేందుకు దాదాపు తొమ్మిదేళ్లు నిరీక్షించా డు. తొమ్మిదేళ్ల నిరీక్షణ తర్వాత తమ కల నెరవేరిందని దీపక్ పేర్కొన్నాడు. కుటుంబ సభ్యులు, స్నేహితుల ఆశీర్వాదాలతో మా హృదయాలు నిండిపోయాయని హుడా వెల్లడిం చాడు. ఇక దీపక్ హుడా.. భారత్ తరపున 21 టీ20లు, 10 వన్డేలు ఆడాడు. ఐపీఎల్‌లో ఎల్ఎస్‌జీలో ఆల్‌రౌండర్‌గా ఉన్నాడు.

# ఆసియా కప్‌లో నేపాల్ బోణీ

## అర్ధ శతకంతో చెలరేగిన సంజన




**దంబుల్లా :** శ్రీలంక వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్‌లో నేపాల్ బోణీ కొట్టింది. మెగా టోర్నీ ఆరంభ పోరులో యూఏఈ జట్టుపై అద్భుత విజయం సాధించింది. శుక్రవారం దంబుల్లా స్టేడియంలో 6 వికెట్ల తేడాతో ప్రత్యర్థిని చిత్తు చేసింది. ఓపెనర్ సంజనా ఖడ్కా (72 నాటౌట్) అర్ధ శతకంతో విరుచుకుపపడడంతో 116 పరుగుల లక్ష్యాన్ని నేపాల్ 16.1 ఓవర్లలోనే కొట్టేసింది. ఆసియా కప్ ఆరంభ మ్యాచ్‌లో తొలుత ఆడిన యూఏఈ రన్స్ చేసింది. నేపాల్ బౌలర్ల ధాటికి టాపార్డర్ కుప్పకూలిన వేళ కుశి శర్మ(36), కవిశ ఎగొడగె(22)లు జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ అందించారు. అనంతరం ఛేదనకు దిగిన నేపాల్ 39 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఓపెనర్ సీతా రనమగర్ (7) స్వల్ప స్కోర్‌కే ఔటైనా మరో ఓపెనర్ సంజనా ఖడ్కా(72) అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగింది. యూఏఈ బౌలర్లను ఉతికేస్తూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించింది. అయితే.. మరో ఎండ్‌లో వచ్చిన వాళ్లు వచ్చినట్టే పెవిలియన్ చేరగా.. పూజా మహతో(7 నాటౌట్) జట్టును విజయతీరాలకు చేర్చింది. దాంతో, నేపాల్ 16.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి.. 6 వికెట్ల విజయంతో గ్రూప్ 'ఏ' లో అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది. సూపర్ ఫిఫ్టీతో జట్టును గెలిపించిన సంజన 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకుంది.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657